క్లుప్తంగా

25న విక్టరీ డే

మోత్కూరు : గురుకులాల్లో చదివిన మలావత్ పూర్ణ, ఆనంద్, స్వేరోస్ చిన్న వయసులో ఎవరెస్ట్ శిఖరం అధిరోహించి ప్రపంచ రికార్డు సృష్టించిన రోజు సందర్భంగా ఈనెల 25న విక్టరీ డేగా అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో స్వేరో నెట్‌వర్క్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆ సంస్థ జిల్లా అధ్యక్షుడు ఎర్రవెల్లి నర్సయ్య తెలిపారు. జాతీయ, స్వేరో జెండాలను ఎత్తైన ప్రదేశంలో ఎగుర వేస్తూ కార్యక్రమాలు నిర్వహించాలని కమిటీలో తీర్మానం చేసినట్లు తెలిపారు. అదే రోజు మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే కార్యక్రమంలో గురుకులాల్లో చదివిన మండల స్థాయి ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, ఇంటర్మీడియట్ స్థాయిలో 5 ర్యాంకుల వరకు సాధించిన విద్యార్థులను ప్రముఖుల చేత సన్మానిస్తామన్నారు. 9666797940, 9133550060 సెల్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

రేపు తిరంగా యాత్ర

ఆలేరు : భారత జవాన్లకు సంఘీభావంగా ఆలేరు పట్టణంలో ఈ నెల 25న తిరంగ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వామి వివేకానంద విగ్రహం నుంచి డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహం ర్యాలీ కొనసాగుతుందన్నారు. యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

వంద రోజుల కార్యాచరణపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ సతీష్‌కుమార్

మోత్కూరు : మున్సిపల్ పరిధిలో చేపట్టనున్న వంద రోజుల కార్యాచరణపై మున్సిపల్ సిబ్బందికి శుక్రవారం కమిషనర్ కె.సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. జూన్ 2 నుంచి సెప్టెంబర్ 9 వరకు వంద రోజులలో రోజు వారీగా చేయాల్సిన పనులను వివరించారు. విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పారిశుద్ధ్యం, మంచి నీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో వార్డు ఆఫీసర్లు, జూనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో రాణించాలి



అవగాహన సదస్సులో పాల్గొన్న మహిళలు

యాదగిరిగుట్ట రూరల్ : మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని వీలీడ్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ మల్లీశ్వరి అన్నారు. బోస్కో సేవా కేంద్రం, యాత్ర సంస్థలు సంయుక్తంగా శుక్రవారం మండలంలోని వంగపల్లి గ్రామంలో మహిళల జీవనశైలి, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. గర్భిణులు, బాలింతలు, పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యాత్ర స్వచ్ఛంద సంస్థ సురుపంగ శివలింగం, మంజుల, మాధవి, శ్రీలత, శోభ పాల్గొన్నారు.

రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

యాదగిరిగుట్ట : హైదరాబాద్‌లో ఈ నెల 31న నిర్వహించనున్న టీజేఎఫ్ రజతోత్సవ సభకు సంబంధించిన పోస్టర్‌ను పట్టణ కేంద్రంలో శుక్రవారం పలువురు జర్నలిస్టులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొట్టిపర్తి భాస్కర్, జిల్లా అధ్యక్షుడు అనిల్, జిల్లా నాయకులు గుండ్లపల్లి శ్రీరామ్ గౌడ్, క్లోం సంపత్ గౌడ్, బోధనపు నరేందర్, మాటూరి ప్రభాకర్‌గౌడ్, బూడిద శ్రీహరి, గోర్ల నవీన్, జేగిని విజయ్, లింగాల సుధాకర్, నీల బాలరాజు, గుండు రవి, మేకల రాజు, పుట్ట హనుమత్, గుండు మహేందర్, డంగు నరేందర్, బుక్కాల నరేష్, ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గంధమల్ల రాజు, గుజ్జ నరేష్, మొగిలిపాక కనక రాజు, వడ్లకొండ సిద్దులు, కర్రె గణేష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోటకొండూర్ : మోటకొండూర్ గ్రామానికి చెందిన పంచాయతీ కార్మికుడు వడ్డెబోయిన యాదయ్య ఇటీవల మృతి చెందాడు. ఆయన కుటుంబానికి 2013–18 గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు గురువారం పరామర్శించి రూ. 12 వేల ఆర్థికసాయం, బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొంతం మోహన్ రెడ్డి, భాస్కరుణి రఘునాథరాజు, బచ్చ శ్రీశైలం, సత్యనారాయణ, వెంకటేష్, భూమండ్ల మల్లేష్, గిరిబోయిన మల్కయ్య పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీకి పరామర్శ

తుర్కపల్లి : మండలంలోని దత్తాయపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ గిద్దె కర్ణాకర్‌ను ఆర్టీఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆయనవెంట గ్రామస్తులు మల్లేష్, ఎరుకల వెంకటేష్ గౌడ్, చంద్రయ్య, నవీన్,కార్తీక్,కొండల్ రెడ్డి,బొందయ్య, ప్రవీణ్, రామచంద్రయ్య, పోషయ్య పాల్గొన్నారు.

చెత్తకుప్పలో సూచికబోర్డు

రామన్నపేట : ముందు వచ్చే గ్రామాల వివరాలు.. రోడ్డు ఎలా ఉంది.. ప్రయాణ దూరాన్ని తెలిపే సూచిక బోర్డుల గురించి పట్టించుకునే వారే కరువయ్యారు. వాటి నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహిస్తుండడంతో అవి చెత్తకుప్పల్లో దర్శనమిస్తున్నాయి. రామన్నపేట మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఎదురుగా కొమ్మాయిగూడెం రోడ్డు వెంట ఏర్పాటు చేసిన సూచికబోర్డు చెత్తకుప్పలో పడిపోయి తుప్పు పట్టిపోతోంది. సూచిక బోర్డు లేకపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి చెత్తకుప్పలో పడిపోయిన సూచిక బోర్డును తిరిగి యథాస్థానంలో ఏర్పాటు చేయాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.



రామన్నపేట పోలీస్ స్టేషన్ సమీపంలో చెత్తకుప్పలో పడిపోయిన సూచిక బోర్డు

అసంపూర్తిగా ఆరోగ్య ఉపకేంద్రం

తుర్కపల్లి : మండలంలోని వేల్పుపల్లి గ్రామంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. విద్యా, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ నల్లగొండ నుంచి గతేడాది పీహెచ్‌సీ సబ్ సెంటర్‌కు రూ.20 లక్షల నిధులు మంజూరయ్యాయి. దీంతో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కాగా పిల్లర్ల దశలో నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ప్రస్తుతం పంచాయతీ కార్యాలయంలోని ఓ గదిలో ఆరోగ్య ఉపకేంద్రానికి నిర్వహిస్తుండడంతో వైద్య సేవలు అందించడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణం పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



పిల్లర్ల దశలో నిలిచిన ఆరోగ్య ఉపకేంద్రం

కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

ఆలేరురూరల్ : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొలనుపాకలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో అదనంగా లారీలను కేటాయించి రవాణా చేయించాలని అధికారులను ఆదేశించారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, ఆర్.ఐ పూర్ణచందర్, ఏఈఓ శివకుమార్, సెంటర్ ఇన్‌చార్జ్ మధుసూదన్, ఐలయ్య, అంజయ్య, ఐల య్య, విజయేందర్ రెడ్డి, కనకయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

వలిగొండ : ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గోకారంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించా రు. కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు తరలించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ. ఏపీఎం జాని, కర్ణాకర్ రెడ్డి పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : కొలనుపాక కొనుగోలు కేంద్రంలో ధాన్యం పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

అడ్డగూడూరు: ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని మానాయికుంట గ్రామంలో ఏర్పాటు చేసిన పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆర్డీఓ కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూకం వేయకుండా ఉన్న ధాన్యం రాశులను వెంటనే తూకం వేయాలని సూచించారు. రైస్ మిల్లులకు ఎగుమతి చేసిన ధాన్యం లారీలను త్వరగా అన్‌లోడ్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ శేషగిరి రావును ఆదేశించారు. ఆయన వెంట ఏఓ పాండురంగాచారి, ఆర్ఐ ఉంపేదర్, సీఈఓ వెంకటేశ్వర్లు, ఏఈఓ నవనీత తదితరులు పాల్గొన్నారు.



అడ్డగూడూరు : కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతున్న ఆర్డీఓ కృష్ణారెడ్డి

కాంగ్రెస్ విధానాలతోనే ఉగ్రవాదం విస్తరించింది

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి

చౌటుప్పల్ : కాంగ్రెస్ విధానాలతోనే ఉగ్రవాదం విస్తరించిందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన తిరంగా యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి ఓటు బ్యాంకు రాజకీయమే చేసింది తప్పా.. ఏనాడు దేశ హితం కోసం ఆలోచన చేయలేదని ఆరోపించారు. దేశం కోసం ప్రాణాలర్పిస్తున్న సైనికుల త్యాగాలను తక్కువగా చేసి మాట్లాడడం మానుకోవాలన్నారు. ఉగ్రవాదంపై పోరు ఆగదన్నారు. ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్తాన్ దేశానికి సరైన గుణపాఠం తప్పదన్నారు. ప్రజలంతా దేశానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలు సైతం ప్రతి అంశాన్ని రాజకీయం చేయకుండా దేశ ప్రయోజనాల విషయంలో అందరూ కలిసికట్టుగా ఉండాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మున్సిపల్, మండల అధ్యక్షులు కదారి కల్పనయాదవ్, కైరంకొండ అశోక్, మాజీ సర్పంచ్‌లు రమనగోని దీపిక, మునగాల తిరుపతిరెడ్డి, జిల్లా కార్యదర్శులు ఆలె చిరంజీవి, బత్తుల జంగయ్య, మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, నాయకులు ముత్యాల భూపాల్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, రిక్కల సుధాకర్‌రెడ్డి, చినుకని మల్లేష్, కంది లక్ష్మారెడ్డి, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, అయిలయ్య, ఉబ్బు భిక్షపతి, పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, కట్ట కృష్ణ, బోయ సంజీవ, అంబేద్కర్, దిండు భాస్కర్, వంశీ, తడక సురేఖ, నూనె మాధవి, గోశిక నీరజ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గంగిడి మనోహర్‌రెడ్డి

విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి

రాజాపేట : విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని డీఈఓ కందుల సత్యనారాయణ అన్నారు. శుక్రవారం రాజాపేట ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయ శిక్షణ శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణను ఉపాధ్యాయులు సద్వినియోగంచ చేసుకోవాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచుతూ మంచి నైతిక విలువలతో కూడిన నాణ్యమైన విద్యను బోధించాలన్నారు. ప్రతి విద్యార్థి ధారాళంగా చదివేందుకు, గణిత పరిక్రియలు సులభంగా నేర్చుకునేలా ప్రోత్సహించాలని అందుకు అనుగుణంగా భోదన మెలుకువలను ఈ శిక్షణ శిబిరంలో నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చందా రమేష్, ప్రధానోపాధ్యాయులు ఎం. శశికుమార్, ప్రభాకర్, ఎంఆర్పీలు ఎన్ భరత్, కరుణాకర్, మహేందర్, ఎస్. శ్రీధర్, కె. నరేష్, రాజ రాజేశ్వరి, కె. సరిత తదితరులు పాల్గొన్నారు.



రాజాపేట : ఉపాధ్యాయ శిక్షణ శిబిరంలో పాల్గొని మాట్లాడుతున్న డీఈఓ

గ్రామ దేవతల పండుగలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు

రామన్నపేట : గ్రామ దేవతల పండుగలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని జనంపల్లి గ్రామంలో జరిగిన శ్రీ భ్రమరాంభ సమేత మల్లికార్జునస్వామి కల్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువత భక్తిభావాన్ని పెంపొందించుకుని సన్మార్గంలో ఎదగాలన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోచబోయిన మల్లేశం, నాయకులు కమ్మంపాటి శ్రీనివాస్, వేమవరపు సుధీర్‌బాబు, దోమల సతీష్, పున్న వెంకటేశం, కన్నెబోయిన బలరాం, జాడ సంతోష్, బండ రంగారెడ్డి, నక్క నరేందర్, నల్ల సైదులు, సాప్పరి నర్సింహ, మేడబోయిన మహేష్, పోచబోయిన ఆనంద్, కైరంకొండ గోవర్దన్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చేపల మృత్యువాత.. ఆందోళనలో మత్స్యకారులు

- రాఘవాపురంలోని బీబీసాహెబ్ చెరువులో గుట్టలుగా తేలిన చేపలు
- రసాయన వ్యర్థాలు కలవడమే కారణమని మత్స్యకారుల ఆరోపణ

బీబీనగర్ : మండంలోని రాఘవాపురం గ్రామంలోని బీబీసాహెబ్ చెరువులో పెద్ద ఎత్తున చేపలు మృత్యువాత పడ్డాయి. చెరువు ఒడ్డు వెంబడి మృతి చెందిన చేపలు గుట్టలుగా దర్శనమిస్తున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా చేపలు చనిపోవడంతో మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యర్థ రసాయనాలు చెరువులో కలవడంతోనే చేపలు మృతి చెందాయని మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. అయితే ఇటీవల బునాదిగాని కాలువ మరమ్మతుల కారణంగా గత కొద్ది రోజులుగా చెరువులోకి బునాది కాలువ నీటిని విడుదల చేయలేదు. గత మూడు రోజులుగా బునాదిగాని కాల్వ నుంచి నీటిని చెరువులోకి వదులుతున్నారు. బునాదిగాని కాలువలో వ్యర్థ రసాయనాలు, కెమికల్‌ను డంప్ చేయడంతో కాలువ నీరు కలుషితమైందని దీంతో ఆ నీరు వచ్చి చెరువులో చేరడంతోనే చేపలు మృత్యువాత పడుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. మూసీలో రసాయన వ్య ర్థాలను ట్యాంకర్లలో తెచ్చి డంప్ చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



చెరువులో మృతి చెందిన చేపలు

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

యాదగిరిగుట్ట రూరల్: ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నకందుకూరు గ్రామంలో నిర్వహించిన మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్లోం క్రిష్ణ, ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ, సహాయ కార్యదర్శి పేరబో యిన మహేందర్, ఆరె పుష్ప, కొల్లూరి రాజయ్య, చెక్క వెంకటేశ్, బబ్బూరి శ్రీధర్, మహేందర్, గోరేటి రాములు, పెంటయ్య, హేమలత, నర్సమ్మ, బాలకిషన్ పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి జినుకల కనకయ్య, బుషిపాక రమేష్, నాయకులు గుర్రం లక్ష్మినర్సింహ రెడ్డి, తండ సత్తయ్య, రామచంద్రు, అవిశెట్టి అవిలుమల్లు, మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, కాంగ్రెస్ మహిళా విభాగం పట్టణ, జయశ్రీ, అన్నెపు పద్మ, కురుమిళ్ల ప్రమీల, చింత సోమనర్సమ్మ, కారుపోతుల వెంకన్న, మార్కెట్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఎన్‌కౌంటర్‌పై న్యాయ విచారణ జరిపించాలి

భువనగిరిటౌన్ : మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుది బూటకపు ఎన్‌కౌంటర్ అని, దీనిపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం భువనగిరి అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజా సంఘాల అధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ. మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధమని లేఖలు విడుదల చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, ఆపరేషన్‌కగార్ పేరుతో మావోయిస్టులను చంపడమే లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపించారు. మావోయిస్టులకు మద్దతుగా ప్రజ లు, ఆదివాసీలు, ప్రజాస్వామికవాదులు, అన్ని పార్టీల శ్రేణులు ఉద్యమాలకు పూనుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ రామచంద్రయ్య. తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కావలి యాదయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కమిటీ అధ్యక్షుడు కాశపాక మహేష్ ప్రధాన కార్యదర్శి రాసాల నరసింహ, తెలంగాణ వికలాంగుల వేదిక జిల్లా అధ్యక్షులు మచ్చ ఉపేందర్,పుట్ట రమేష్ మండల సహాయ కార్యదర్శి ఉడుత రాఘవులు, రాసాల బాలస్వామి, చిక్కుల కర్ణాకర్, నరాల బాలకష్ణ, చొప్పరి సత్తయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న నాయకులు

పెండింగ్ బిల్లులు చెల్లించాలని మాజీ సర్పంచ్‌ల నిరసన

భూదాన్‌పోచంపల్లి : గ్రామ పంచాయతీలలో చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ డబ్బులను చెల్లించాలని డిమాండ్ చేస్తూ పలువురు మాజీ సర్పంచ్‌లు శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పెద్దగూడెం మాజీ సర్పంచ్ మన్నె పద్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ బిల్లులు రూ.1200 కోటట్లు రావల్సి ఉండగా ప్రభుత్వం కేవలం రూ.153 కోట్లు విడుదల చేసిందని అన్నారు. పోచంపల్లి మండలానికి ఒక్క రూపాయి కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పక్కీరు లావణ్యదేవేందర్ రెడ్డి, మట్ట బాలమణిసుదర్శన్, కుక్క భిక్షపతి తదితరులు ఉన్నారు.



ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న మాజీ సర్పంచ్‌లు

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

ఆలేరురూరల్ : మాజీ సర్పంచ్‌లకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సర్పంచ్‌ల ఫోరం సంఘం మండల అధ్యక్షుడు ఒక్క రామ్‌ప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆలేరు పట్టణం గెస్ట్ హౌజ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లుల చెల్లించాలని 18 నెలలుగా ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం ఏమాత్రం సర్పంచ్‌ల బాధలు పట్టించుకోవడం లేదన్నారు. అప్పులు చేసి గ్రామాలను అభివృద్ధి చేస్తే వడ్డీలు కట్టలేక వడ్డీలు కట్టడానికి తిరిగి అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల లక్ష్మిప్రసాద్‌రెడ్డి, వడ్ల నవ్యశోభన్‌బాబు, పాండరి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

చౌటుప్పల్ : మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఏక్ పేడ్ మాకే నామ్ పథకంలో భాగంగా శుక్రవారం పట్టణ కేంద్రంలో మహిళా సంఘాలతోఉమెన్ ఫర్ ట్రీస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు, అమృత మిత్రలు పట్టణంలో మొక్కలు నాటేందుకు అనువైన ప్రాంతాలను గుర్తించాలన్నారు. జూన్ 05నుంచి ఆగస్టు 31వరకు గుర్తించిన స్థలాల్లో మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ రాములు, మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, టీఎంసీ కవిత, పర్యావరణ ఇంజినీర్ రేణుకుమార్, టీడబ్ల్యూ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

బీర్ల అయిలయ్యపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం



కర్రె వెంకటయ్య దిష్టిబొమ్మతో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

యాదగిరిగుట్ట: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగ సత్యనారాయణ, బందారపు భిక్షపతి, గుండ్లపల్లి వాణి, గుండు జ్యోతి అన్నారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, మాజీ కౌన్సిలర్ గౌలికార్ అరుణ, ముక్కెర్ల మల్లేష్, భరత్‌గౌడ్, గుడ్ల నరేష్, బిట్టు హరీష్, సలాం, గుండు నర్సింహ, బాల్‌రెడ్డి, కలకుంట్ల శేఖర్‌గౌడ్, హేమేందర్ పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన మాజీ మంత్రి హరీష్‌రావు



వధూవరులను ఆశ్వీరదిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

భువనగిరి : భువనగిరి మండలంలోని కూనూరు గ్రామ మాజీ సర్పంచ్ అంకర్ల మురళీ కృష్ణ సోదరుడు భరత్‌కుమార్ వివాహానికి శుక్రవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు హాజరై వధూవరులను ఆశ్వీరించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ క్యామ మల్లేష్, నాయకులు తదితరులు ఉన్నారు.

భూములు కోల్పోయే రైతులకు పరిహారం చెల్లిస్తాం

రామన్నపేట : ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాలువల నిర్మాణంలో భూములు కోల్పోయే రైతులకు పరిహారం చెల్లిస్తామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జగన్నాథం తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలోని రైతు వేదికలో వెల్లంకి రెవెన్యూ గ్రామపరిధిలోని రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2011లో నిర్వహించిన సర్వే ప్రకారం 70మందికి పైగా రైతులు భూములు కోల్పోగా 42మంది రైతులకు పరిహారం చెల్లించినట్లు తెలిపారు. వివిధ కారణాల వల్ల పరిహారం పొందని రైతులు తమ పాత, కొత్త పాస్‌బుక్ జీరాక్స్ ప్రతులను తీసుకొచ్చి పరిహారం పొందాలన్నారు. ప్రస్తుత మార్కెట్ రేట్ ప్రకారం పరిహారం చెల్లించాలని రైతులు కోరగా 2013లో జరిగిన అవార్డ్ ప్రకారమే పరిహారం చెల్లించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐబీడీఈ కృష్ణారెడ్డి, తహసీల్దార్ లాల్‌బహదూర్‌శాస్త్రి, ఆర్ఐ శోభ తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట : సమావేశంలో మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జగన్నాథం

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

యాదగిరిగుట్ట: సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా అధ్యక్షుడు ఎండీ జహంగీర్ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో శుక్రవారం నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జూన్ 9, 10, 11వ తేదీల్లో యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహించనున్న పార్టీ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలపై భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, జిల్లా కమిటి సభ్యులు గడ్డం వెంకటేష్, పట్టణ కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, నాయకులు ఎస్కే లతీఫ్, షరీఫ్, పేరబోయిన నర్సింహ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు క్షమాపణ చెప్పాలి

ఆలేరురూరల్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య బహిరంగ క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, పుట్ట మల్లేషం డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. సమావేశంలో మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ్‌నర్సయ్య, మొరిగాడి వెంకటేష్, కందుల శంకర్, ఎసిరెడ్డి మహేందర్‌రెడ్డి, అడెపు బాలస్వామి, జల్లి నర్సింహులు, బేతి రాములు, కందుల రామన్, రామ్‌ప్రసాద్, గ్యాదపాక నాగరాజు, ఐలి కృష్ణ, మహేందర్, భానుచందర్, సుదీర్, భరత్, ఎండీ ఫయాజ్ పాల్గొన్నారు.

కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు సహించం

గుండాల : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎండీ ఖలీల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేటీఆర్‌పై ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రతిపక్ష నాయకులపై విమర్శలు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో నాయకులు మూగల శ్రీనివాస్, చెన్నారెడ్డి, సంగి బాలకృష్ణ, కునగల్ల మల్లేష్, మొగులయ్య, శ్రీనివాస్‌రెడ్డి, అంజిరెడ్డి, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్‌కు మరమ్మతులు చేయించాలని వినతి

రామన్నపేట : మండలంలోని సిరిపురం గ్రామంలో ఏడవ వార్డులో నిరుపయోగంగా ఉన్న వాటర్‌ప్లాంట్‌కు మరమ్మతులు చేయించాలని కోరుతూ సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామశాఖ కార్యదర్శి అంబటి మల్లారెడి, దోమలపల్లి నర్సింహ, మోటె స్వామి, షరీఫ్, మిర్యాల నర్సింహ, రాజు తదితరులు పాల్గొన్నారు.